# క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
27-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:150

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# సురేఖ బ్రహ్మాస్త్రం!

**కాంగ్రెస్ హై కమాండ్ చర్యలకు దిగితే మంత్రి పదవితో పాటు శాసన సభ్యత్వానికి రాజీనామా**

**ఆత్మగౌరవం పేరుతో రాజకీయ పోరాటం**

**భారీ ప్రణాళిక**


తెలంగాణలో మంత్రి సురేఖ చుట్టూ ముసిరిన వివాదం చివరకు హైకమాండ్ వద్దకు వెళ్లి ఆగింది. పార్టీ అంతర్గత వ్యవహారాలు, ప్రభుత్వంపై సురేఖ అంతర్గతంగా చేసిన వ్యాఖ్యలు, ఆమె కుమార్తె చేసిన కామెంట్స్ విభాగానికి కారణం అయ్యాయి. అయితే ఇప్పుడు హై కమాండ్ తీసుకునే నిర్ణయమే అత్యంత కీలకంగా మారనుంది. పార్టీ క్రమశిక్షణ కమిటీ, ఢిల్లీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని.. ఐ కమాండ్ ఆదేశాల తర్వాతే తన తదుపరి రాజకీయ అడుగులు ఉంటాయని సురేఖ తన అనుచరులు, సన్నిహితులు వద్ద స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఆది నుంచి స్టాండ్ అదే.. ఆది నుంచి మంత్రి సురేఖ అదే స్టాండుకు కట్టుబడి ఉన్నారు. ఈ వివాదంలో తన కుమార్తె సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలపై వస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండిస్తున్నారు. సొంత అభిప్రాయాలు కలిగిన తన కుమార్తె మాట్లాడిన మాటలకు.. పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న తనను బాధ్యురాలిని చేయడం సరికాదనేది ఆమె ప్రధాన వాదన.

- మిగతా 2వ పేజీలో

# సురేఖకు ఓకే చెప్పిన బిజెపి!



**కాంగ్రెస్ వేటు వేస్తే చేరేది కమలం పార్టీలోనే..**

**ఆమెపై భారతీయ జనతా పార్టీ నేతల అనుకూల వ్యాఖ్యలు**

మంత్రి కొండా సురేఖకు బిజెపి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా? ఆమెపై వేటు పడితే చేరేది బిజెపిలోనా? ఆమెకు అనుకూలంగా బిజెపి నేతలు చేస్తున్న ప్రకటనలు ఏ కోణంలో చూడవచ్చు? ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో దీని పైనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం సురేఖ విషయంలో పొమ్మనలేక పొగ పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి ఉంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** పేరుకే ఆమె మంత్రిగా ఉంటారు. అధికారాలు మాత్రం ఉండవు. ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. దీంతో తనంతట తానుగా పార్టీకి గుడ్ బై చెప్పడం.. పదవులను వదులుకోవడం తప్ప మరో ఆప్షన్ సురేఖకు కనిపించడం లేదు. ఇంకోవైపు ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో కీలక నేతల మద్దతు లేదు. ఇటువంటి తరుణంలో ఆమెకు ఉన్న ఏకైక ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీ అని తెలుస్తోంది.

- మిగతా 2వ పేజీలో



# పదవుల నుంచి తీసేయండి!

**మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత చిన్నారెడ్డిలపై టిపిసిసి క్రమశిక్షణ కమిటీ సిఫార్సులు**

**హై కమాండ్ కు అందించిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

- మిగతా 3వ పేజీలో

# ఏపీలో తీవ్ర దుర్భిక్షం!

**చంద్రబాబు సర్కార్ ఏం చేస్తోంది**

**విరుచుకుపడిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి**

**తక్షణం కరువు పరిస్థితులపై దృష్టి పెట్టాలని సూచన**



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్న ప్రభుత్వం సరైన రీతిలో ముందు జాగ్రత్తలు తీసుకోలేదని తప్పుపట్టారు. 28 జిల్లాలకు గాను 25 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయితే.. ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందని ప్రశ్నించారు. 688 మండలాలకు గాను.. 625 మండలాల్లో లోటు వర్షపాతం ఉందన్నారు. ఎల్ నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా ఇప్పటివరకు రైతులను ఎందుకు ఆదుకునే చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు.

మిగతా 2లో



# కేంద్ర మంత్రివర్గ విస్తరణ?

**20 మంది ఎంపీలకు చాయ్ పే చర్చకు ఆహ్వానం**


**ఢిల్లీలో మారుతున్న రాజకీయం..ప్రధాని కీలక నిర్ణయం**

మరోసారి కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై బలమైన చర్చ ప్రారంభం అయింది. దీనికి ప్రధాన కారణం రేపు కొంతమంది ఎంపీలకు ప్రత్యేకంగా పిలుపు రావడమే. ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 27న సుమారు 20 మంది ఎంపీలకు చాయ్ పే చర్చ నిమిత్తం తన నివాసానికి ఆహ్వానించినట్లు ప్రచారం జరుగుతోంది.



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** ఆ మరుసటి రోజు ప్రధాని విదేశీ పర్యటనకు వెళ్లనుండడంతో.. ఈ భేటీ ముగిసిన వెంటనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రకటన ఉంటుందన్నది ఇప్పుడు హల్చల్ చేస్తున్న అంశం. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతోంది. అందుకే క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

- మిగతా 2వ పేజీలో




# అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

**చెట్టును ఢీకొన్న కారు.... ముగ్గరు దుర్మరణం**

**నిజామాబాద్‌కు చెందిన నవీన్ ఉన్నట్లు సమాచారం**

నిజామాబాద్: అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు కుటుంబసభ్యులకు ఈ సమాచారం అందింది. ఉన్నత చదువుల

మిగతా 2లో

# ఏపీలో కొత్త పింఛన్లు!



**వృద్ధులతో పాటు వితంతువులకు అందించేందుకు నిర్ణయం**

**మూడు లక్షల పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం ఆసక్తి**

**సెప్టెంబర్ నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**అక్టోబర్ నెల నుంచి పంపిణీ**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త పింఛన్లు అందించేందుకు నిర్ణయించింది. మూడేళ్ల కాలంగా

మిగతా 2లో

# భట్టి నువ్వే దిక్కు!



**కొండా ఫ్యామిలీ చివరి ప్రయత్నం**

**డిప్యూటీ సీఎం విక్రమార్కతో మురళి భేటీ**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్యవర్తిత్వం**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్లో కీలక రాజకీయ పరిణామం. మంత్రి కొండా సురేఖ దంపతుల వ్యవహారం హాట్ టాపిక్ గా మారిన



మిగతా 3లో



# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

**వరదల్లో వందలాది మంది గల్లంతు**

**అందులో 105 మంది భీరతీయులున్నట్లు అంచనా**

**టిబెట్‌లో భారీ వర్షాలతో ఉప్పొంగిన కోశీనది**

**బురదమయంగా మారిన కొండతీర ప్రాంతం**

# భట్టి నువ్వే దిక్కు!

(మొదటి పేజీ తరువాయి)

వేళ కీలక పరిణామం ఒకటి చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కొండా మురళి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకుని ఇద్దరినేతల మధ్య ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఆయన సైతం స్వయంగా ఈ చర్చల్లో పాల్గొన్నట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న తాజా పరిణామాలు, తమపై వస్తున్న ఫిర్యాదులపై వివరణ ఇచ్చేందుకే మురళి ఈ ప్రయత్నం చేసినట్లు గాంధీభవన్ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

**కోమటిరెడ్డిలో భయం..**

అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలో ఇప్పుడు భయం వెంటాడుతున్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవి ఆశించి జాప్యం జరుగుతుండడంతో ఆయన చేసిన వివాదాలు, తెర వెనుక జరుగుతున్న పరిణామాల గురించి హైకమాండ్ కు తెలిసిపోయినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల ఓ రిసార్ట్లో రాజగోపాల్ రెడ్డి 20 మంది ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీలో



క్రమశిక్షణ కట్టు దాటడానికి రాజగోపాల్ రెడ్డి ఒక కారణమన్న నివేదిక హై కమాండ్ కు చేరినట్లు తెలుస్తోంది. ఒకవేళ దీనిపై హై కమాండ్ చర్యలకు ఉపక్రమిస్తే తన రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందికరమని రాజగోపాల్ రెడ్డికి తెలుసు. అందుకే ఆయన సైతం జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సాయం కోరినట్లు బయట ప్రచారం నడుస్తోంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పార్టీకి సమాచారం అందించి డిప్యూటీ సీఎం భట్టి ఈ భేటీకి అంగీకరించినట్లు కూడా గాంధీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇప్పటికే పరిస్థితి చేయి దాటిపోయిందని.. తన చేతుల్లో ఏమీ లేదని భట్టి వారికి వివరించినట్లు సమాచారం.

**ఇప్పటికే వెళ్లిన నివేదిక..**

కొండా ఫ్యామిలీ పై హై కమాండ్ కు ఇప్పటికే నివేదిక వెళ్ళిపోయింది. గత కొద్ది రోజులుగా కొండా ఫ్యామిలీ వ్యవహరించిన తీరు, వారు చేసిన వ్యాఖ్యలపై పూర్తిస్థాయి నివేదిక కాంగ్రెస్ హై కమాండ్ వద్దకు చేరింది. క్రమశిక్షణ ఉల్లంఘనలపై అధిష్టానమే నేరుగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే చర్యలకు ఉపక్రమించే ముందు రాష్ట్ర ముఖ్య నేతలతో చర్చించి నిర్ణయానికి రానుంది. అందుకే వారు భట్టి విక్రమార్కతో సమావేశం అయినట్లు తెలుస్తోంది. పార్టీలో బలమైన వాయిస్ ఉన్న భట్టి.. సానుకూలంగా స్పందిస్తే కొంతైనా ఉపశమనం లభించే అవకాశం ఉందని కొండా వర్గం భావిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# సురేఖ బ్రహ్మాస్త్రం!

అగ్రనాయకత్వం వరకు ఈ అంశం వెళ్ళినా.. తనకు జరిగిన అన్యాయాన్ని.. దారి తీసిన పరిస్థితులను వివరిస్తే హై కమాండ్ తన వైపే ఉంటుందన్న అభిప్రాయంతో ఆమె ఉన్నారు. అదే నమ్మకంతో ముందుకు వెళ్తున్నారు.

**ఏకకాలంలో రెండు పదవులకు..**

మరోవైపు రాజీనామా చేసేందుకు కూడా ఆమె సిద్ధంగా ఉన్నారు. తాను తప్పు చేశానని హై కమాండ్ ఆదేశించిన మరుక్షణం రాజీనామా. కేవలం మంత్రి పదవికి మాత్రమే పరిమితం కాకుండా.. ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి తన ఆత్మగౌరవం చాటుకోవాలని ఆమె భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామం తెలంగాణ కాంగ్రెస్ లో.. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మరోవైపు కాంగ్రెస్ హై కమాండ్ తీసుకునే నిర్ణయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గంతో పాటు పార్టీ కీలక నేతలు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సురేఖ పై



తీసుకునే చర్యలు ఇతరులకు హెచ్చరికగా అవుతాయని రేవంత్ వర్గం భావిస్తోంది. తప్పకుండా చర్యలు తీసుకోవాలని హై కమాండ్ పై ఒత్తిడి పెంచుతోంది. మరి పెద్దలు తీసుకునే నిర్ణయమే తెలంగాణ కాంగ్రెస్ లో జరుగుతున్న వివాదానికి ఒక పరిష్కార మార్గం దొరకనుంది.

# ఏపీలో కొత్త పింఛన్లు!

ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులకు తీపి కబురు చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా మూడు లక్షల మందికి సామాజిక భద్రత పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. ముందుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వితంతువులకు, వృద్ధులకు అందించాలని భావిస్తోంది. సెప్టెంబర్ రెండో వారం నుంచి కొత్త పింఛన్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనుంది. అనంతరం వీటిని పరిశీలించి అక్టోబర్ నెలలో కొత్త పింఛన్ల పంపిణీకి ప్రణాళిక రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ అధికారులు గత వారం రోజులుగా కొత్త పింఛన్ల పై కసరత్తు చేస్తున్నారు. అయితే సెప్టెంబర్ మొదటి వారంలో ఏపీ ప్రభుత్వం పింఛన్లపై అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది.

**సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం..**

కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇంతవరకు కొత్త పింఛన్ల అంశం అమలు కాలేదు. ఈ నేపథ్యంలో కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అయితే ఈసారి సమగ్ర కుటుంబ సర్వేను ప్రాతిపదికగా తీసుకోనుంది. రాష్ట్రవ్యాప్తంగా 1.70 లక్షల మంది వితంతువులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. పింఛన్లకు సంబంధించి అర్హుల వివరాలను ఆరు అంచల నిబంధనలతో తనిఖీ చేయించింది. చివరిగా 1.50 లక్షల మంది అర్హులు ఉన్నట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. వచ్చే నెలలో దరఖాస్తులు స్వీకరించిన అనంతరం మరోసారి పరిశీలించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇప్పటికే ఓ లక్ష మందికి సంబంధించిన సమాచారాన్ని అధికారులు సేకరించారు. అయితే రాష్ట్రంలో చేనేత కార్మికులతో పాటు గీత కార్మికులు, చర్మ కారులు, డప్పు కళాకారులు వంటి వృత్తి పరమైన పింఛన్లను క్యాటగిరీల వారీగా విభజించారు. 70 వేల మంది వరకు లబ్ధిదారులు ఉంటారని అంచనా వేస్తున్నారు.

**స్థానిక ఎన్నికల దృష్ట్యా..:** కొత్త పింఛన్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించిన తర్వాత ఎంపిక ప్రక్రియ జరపనున్నారు. మరోవైపు నకిలీ దివ్యాంగ పింఛన్లకు సంబంధించి కూడా ప్రభుత్వం చర్యలకు దిగే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా రకాల పరిశీలనలు జరిపింది ప్రభుత్వం. ప్రాధాన్యత క్రమంలో ఫేక్ దివ్యాంగ పింఛన్ల పై చర్యలు తీసుకుంది. జాబితాల నుంచి చాలామంది పేర్లను తొలగించింది. అయితే ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్న వేళ 3 లక్షలకు పైగా కొత్త పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. అయితే ఈ సంఖ్య 5 లక్షల వరకు పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. మూడు లక్షలు అంటే ఏ మూలకు చాలావని.. అందుకే ఐదు లక్షల వరకు పింఛన్లు మంజూరు చేస్తే అందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

కోసం మూడు నెలల క్రితం అమెరికా వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారని తెలుస్తోంది.. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# సురేఖకు ఓకే చెప్పిన బిజెపి!

**ఒక్క బిజెపి తప్ప..:** ఇంతకుముందు చాలా పార్టీల్లో పనిచేశారు కొండా సురేఖ. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తెలంగాణ విభాగం బాధ్యతలు కూడా చూశారు. అయితే జగన్మోహన్ రెడ్డితో విభేదించి బయటకు వచ్చేసారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు సురేఖ. అక్కడ కూడా కెసిఆర్ తో విభేదించి బయటకు వచ్చేసారు. రేవంత్ పిలుపుతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక్కడ మంత్రిగా పదవి చేపట్టి రేవంత్ నాయకత్వాన్ని వ్యతిరేకించి పొలిటికల్ జంక్షన్ లో నిలబడ్డారు. ఒకవేళ కాంగ్రెస్ వే టు వేస్తే తెలంగాణలో మిగతా రాజకీయ పార్టీలు ఆదరించే అవకాశం లేదు. ముఖ్యంగా గులాబీ పార్టీ సురేఖ విషయంలో విముఖత చూపుతోంది. ఈ తరుణంలో బిజెపి లో చేరేందుకు సురేఖ మానసికంగా సిద్ధపడినట్లు తెలుస్తోంది.

**- జనసేనలోకి కుమార్తె..**

మరోవైపు ఈ వివాదానికి కారణమైన సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ జనసేనలో చేరుతారని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. ఓ కీలక నేతతో మంతనాలు జరిపారని కూడా తెలుస్తోంది. కానీ బిజెపికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే మాత్రం ఆమె బిజెపికి దగ్గరవుతున్నట్లు అర్థమవుతుంది. ఈ మొత్తం పరిణామాలపై గులాబీ పార్టీ మౌనంగా ఉంది. బిజెపి నేతలు మాత్రం సురేఖకు అనుకూలంగా స్టేట్మెంట్లు ఇస్తున్నారు. మొత్తానికి అయితే వేటు వేసిన మరుక్షణం బిజెపిలో చేరేందుకు సురేఖ అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# కేంద్ర మంత్రివర్గ విస్తరణ?

**బిజెపి కార్యవర్గాల ఏర్పాటు..**

ఇటీవల భారతీయ జనతా పార్టీ నూతన జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ పూర్తిస్థాయిలో కార్యవర్గాన్ని ప్రకటించారు. అప్పటినుంచి మంత్రివర్గ విస్తరణ పై పెద్ద ప్రచారం నడుస్తోంది. పార్టీ పగ్గాలు పొందిన తర్వాత సంస్థాగతంగా పలు మార్పులు చేసిన నబీన్.. కొత్త తరం నేతలకు, బీసీలతో పాటు మహిళా విభాగాలకు ప్రాధాన్యమిచ్చారు. పార్టీలో నూతన బాధ్యతలు చేపట్టిన వారిలో కొందరు కేంద్ర మంత్రులు కూడా ఉండడంతో.. ఒకరికి ఒకే పదవి నిబంధన, సంస్థాగత బాధ్యతల దృష్ట్యా కొందరిని మంత్రివర్గం నుంచి తప్పించి.. వారి స్థానంలో కొత్త ముఖాలకు అవకాశం కల్పిస్తారని చర్చ నడుస్తోంది.

**ఆ 20 మంది ఎవరు?**

అయితే ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానించిన 20 మంది ఎంపీలు ఎవరు అనేదానిపై జోరుగా చర్చ నడుస్తోంది. మరోవైపు ఈసారి మంత్రివర్గ విస్తరణలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులతో పాటు రాబోయే ఏడాది కాలంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అయితే గతంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ ఇటువంటి సమావేశాలకు ప్రాధాన్యం ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. అయితే మంత్రివర్గ విస్తరణ వార్తలపై అధికారికంగా రాష్ట్రపతి భవన్ కానీ.. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి కానీ ఎటువంటి ప్రకటన రాలేదు. గురువారం సాయంత్రానికి దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## విదేశీయుడి ఆత్మహత్యా యత్నం

హైదరాబాద్: హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఓ విదేశీయుడిని సైఫాబాద్ పోలీసులు రక్షించారు. సచివాలయం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న సైఫాబాద్ పోలీసులు.. గమనించి తాడు సాయంతో విదేశీయుడిని రక్షించారు. ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి టోలిచౌకి పారామౌంట్ కాలనీలో నివాసం ఉంటున్న సుడాన్ దేశానికి చెందిన నాజర్ ఆడమ్ బడా వేగా (25) గుర్తించారు. విచారణ నిమిత్తం లేక్ పోలీసులకు అప్పగించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై లేక్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఏపీలో తీవ్ర దుర్భిక్షం!

తాడేపల్లిలో జగన్మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చర్యలను తీవ్రస్థాయిలో తప్పుపట్టారు.

**ఫోటోలతో ఆర్భాటం..**

రాష్ట్రాన్ని కరువు కాటేస్తున్న సీఎం చంద్రబాబు కళ్ళు తెరవడం లేదని జగన్ విమర్శించారు. రాష్ట్రంలో అన్నిచోట్ల కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. కేవలం మంత్రుల తో పాటు ఎమ్మెల్యేలు ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారని.. పబ్లిసిటీ స్టంట్ లు ఇస్తున్నారు అంటూ ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితి ఉంటుందని ముందే తెలిసినా సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి స్థిరీకరణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతులు అప్పులు చేసి.. పెట్టుబడి పెట్టి.. అష్ట కష్టాలు పడి విత్తనాలు, ఎరువులు కొని నార్లు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుల శ్రమతో పాటు పెట్టుబడి అంతా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**రాయలసీమపై శ్రద్దేది..**

మరోవైపు శ్రీశైలం రిజర్వాయర్ గరిష్ట నీటిమట్టం 885 అడుగులు ఉంటే.. ఈ ఆగస్టులోనే 879.5 అడుగులకు నీళ్లు వచ్చిన సరే.. పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు నీళ్లు ఇచ్చేందుకు మనసు రాలేదన్నారు. నాగార్జునసాగర్ కింద ప్రాంతాల్లో వ్యవసాయ పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ కింద పులిచింతల దగ్గర రెండు లిఫ్టులు అక్రమంగా పెట్టి.. పంపు హౌస్ లు కడుతున్నా చంద్రబాబు చోద్యం చూస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు జగన్మోహన్ రెడ్డి. ఒకవైపు ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సరిగ్గా నీరు ఇవ్వకపోగా.. తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్థితిలో చంద్రబాబు సర్కార్ ఉండడం దారుణం అన్నారు.

**కరువు ప్రణాళిక ఏది?**

చంద్రబాబు కేవలం రాజకీయాల లబ్ధి కోసమే పాకులాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ తమపై తప్పుడు ప్రచారాలు, అబద్ధాలు చెబుతున్నారని ధ్వజం ఎత్తారు. కరువు సమయంలో రైతులను, రైతులను ఎలా ఆదుకుంటారో మాత్రం చెప్పడం లేదని దుయ్యబట్టారు జగన్. వ్యవసాయం పై ఆధారపడి ఉపాధి పొందుతున్న కూలీలకు అదనంగా ఉపాధి హామీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఆహార భద్రత కల్పించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వం డైవర్షన్, రెడ్ బుక్ రాజకీయాలపై ఫోకస్ పెట్టిందని విమర్శించారు. ఇలాంటి కరువు పరిస్థితుల్లో ప్రజలను, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు జగన్మోహన్ రెడ్డి. ఈ అంశాలపై ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని చంద్రబాబుకు సూచించారు...

# ఇరాన్‌పై కొత్తగా దాడులు చేయబోం

## విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడి

వాషింగ్టన్: పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య పరస్పర దాడులు ప్రస్తుతానికి ఆగినా.. యుద్ధ మేఘాలు మాత్రం తొలగిపోలేదు. ఇరాన్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేసేలా ఆంక్షలు విధించిన అగ్రరాజ్యం తాజాగా కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతానికి ఇరాన్‌పై కొత్తగా దాడులు ఉండవని విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. మిత్రదేశాలకు ఈ విషయాన్ని తెలియజేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇరాన్ వైపు నుంచి మళ్లీ దాడులు ప్రారంభమయితే అమెరికా సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అధికారులు వెల్లడించారు. దాడులు ఉండవని చెప్పినప్పటికీ.. ఇరాన్ ఓడరేవుల నుంచి నౌకల రాకపోకలను కట్టడిచేసేలా హర్మూజ్‌లో దిగ్బంధాన్ని అమెరికా కొనసాగిస్తోంది. మరోవైపు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచేలా కొత్త ఆంక్షలతో విరుచుకుపడింది.



# తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్

**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి**

**ప్రజాభవన్‌లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026-ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడి దారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# పదవుల నుంచి తీసేయండి!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం. పార్టీతో పాటు పార్టీ పెద్దలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖతో పాటు సీనియర్ నేత చిన్నారెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని.. వారిద్దరి పదవులును తొలగించాలంటూ టిపిసిసి క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లురవి, వైస్ చైర్మన్ సంబంధిత నేతలు ఇచ్చిన వివరణలు, వీడియో ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నివేదికను టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు అందజేశారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ నివేదికను ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ద్వారా అధిష్టానానికి పంపించినట్లు తెలుస్తోంది.



**తప్పు చేశారు..**

మంత్రి సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ పరకాలలో సీఎం రేవంత్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించేలా ఉన్నాయని.. క్రమశిక్షణ కమిటీ ప్రాథమికంగా గుర్తించింది. తన కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని.. అవి ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని సురేఖ ఇచ్చిన లిఖితపూర్వక వివరణను కమిటీ పరిశీలించింది. అయితే పార్టీతో పాటు ప్రభుత్వ ప్రతిష్టకు నష్టం కలిగించేలా ఉన్నా ఆ వ్యాఖ్యలను మంత్రి బహిరంగంగా ఎందుకు ఖండించలేదన్న అంశాన్ని నివేదికలో ప్రధానంగా ప్రస్తావించినట్లు సమాచారం. అంతేకాకుండా తనపై కుట్ర జరుగుతోందంటూ సురేఖ రాసిన తదుపరి లేఖలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల ఫిర్యాదులను కూడా నివేదికలో పొందుపరిచినట్లుగా తెలుస్తోంది. అంతిమంగా ఆమె గీత దాటారని.. వేటు వేయాలని సిఫారసు చేశారు.

**చిన్నారెడ్డిని సైతం..**

మరోవైపు వనపర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి పై బహిరంగంగా అనుచిత విమర్శలు చేశారని ఆరోపణలపై మాజీమంత్రి ఇచ్చిన వివరణను కూడా కమిటీ పరిశీలించింది. చిన్నారెడ్డి సమర్పించిన వివరణకు, ఎమ్మెల్యే మేఘా రెడ్డి కమిటీకి అందజేసిన పెన్ డ్రైవ్ దృశ్యాలు, ఫిర్యాదుకు మధ్య స్పష్టమైన తేడాలు ఉన్నట్లు గుర్తించారు. పార్టీ పదవుల్లో ఉంటూ సొంత పార్టీ ఎమ్మెల్యేలపై బహిరంగంగా విమర్శలు చేయడం క్యాడర్ లో అయోమయానికి కారణం అవుతోందని.. భవిష్యత్తులో ఇటువంటి పునరావృత్తం కాకుండా హెచ్చరించడంతోపాటు పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. అయితే హై కమాండ్ కు ఈ నివేదికలు వెళ్లడంతో అంతటా ఒకటే చర్చ నడుస్తోంది. అయితే సరైన సమయంలో వీరిపై చర్యలు ఉంటాయని కూడా కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

# 28 నుంచి ఇందిరమ్మ ఇళ్ల లాటరీ

**రోజుకు నాలఅఉగు నియోజకవర్గాల్లో నిర్వహణ**

హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా హైదరాబాద్ పరిథిలో నిర్మించనున్న ఇండ్ల కేటాయింపు లాటరీ పక్రియ ఈ నెల 28 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు చొప్పున 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు ఈ పక్రియను చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం తెలిపారు. ఈ లాటరీ పక్రియనంతటినీ యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా లాటరీ డ్రా తీసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాభావం భద్రతా ఏర్పాట్లు తదితర కారణాల వలన లాటరీ కేంద్రాల్లోకి దరఖాస్తు దారులందరినీ అనుమతించలేమని, అయితే, ఆయా కేంద్రాల వద్ద లాటరీ జరుగుతున్న తీరును ప్రజలందరూ స్క్రీన్లపై వీక్షంచేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లాటరీ పక్రియ ప్రత్యక్ష ప్రసారాన్ని వెబ్ సైట్ లోనూ హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ బిణటట.నౌతిఇ-తిజీ తో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ ల ద్వారా చూడవచ్చని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద ఇండ్లు కావాలనుకునే వారి నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించడమే కాకుండా, అనర్హులుగా గుర్తించిన వారి నుంచి అభ్యంతరాలను కూడా తీసుకుని పరిష్కరించినట్లుగా వైస్ ఛైర్మన్ వి పి గౌతం తెలిపారు.

# గుండెపోటుతో బిటెక్ విద్యార్థి మృతి

**జిన్నారం గ్రామానికి చెందిన వాడిగా గుర్తింపు**

హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): గుండెపోటుతో బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన పోషన్న, నరసవ్వ దంపతుల కుమారుడు మనోహర్ (24) రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం గుండెపోటుతో మనోహర్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోషన్న నరసవ్వ దంపతులకు పిల్లలు లేకపోవడంతో మనోహర్‌ను దత్తత తీసుకున్నారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుతూ చదివిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనోహర్ హఠాన్మరణంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# ఎల్‌నినోపై చర్చకు ఎందుకు రాలేదు

**అసెంబ్లీకి వస్తే నిజాలు తెలుస్తాయని భయం**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

అమరావతి: ఎల్‌నినోపై అసెంబ్లీలో చర్చకు వస్తే వైకాపా ఐదేళ్ల పాలనలోని వాస్తవాలు బయటపడతాయనే జగన్ సభకు రాకుండా ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. చంద్రబాబు ముందుచూపుతో జలాశయాల్లో నీటిని నిల్వ చేయడం వల్లే ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొంటు న్నామన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. గతంలో పట్టిసీమను విమర్శించిన జగన్.. ఇప్పుడు దాని ప్రయోజనాలను చూడాలన్నారు. రాయలసీమకు జగన్ ద్రోహం చేశారని, 102 టెండర్లు రద్దు చేశారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. బీసీలు బాగుపడటం ఆయనకు ఇష్టం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల కోతపై గతంలో పట్టించుకోని వ్యక్తికి ఇప్పుడు మాట్లాడే నైతిక అర్హత లేదని మండిపడ్డారు. మద్యం రవాణా కుంభకోణంలో వైకాపా నేత కారుమూరి నాగేశ్వరరావు అడ్డంగా దొరికితే.. రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ కార్డును వాడుతున్నారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ మెప్పు కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ దోపిడీ, ధన దాహానికి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ విధ్వంసానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టిసీమ పంపులు కాటాకు వేయాలని నాడు జగన్ మాట్లాడ లేదా? అని ప్రశ్నించారు. అదే పట్టిసీమ ప్రాజెక్టు ఎల్ నినో పరిస్థితుల్లో ఆదుకుంటోందని గుర్తు చేశారు.సీఎం చంద్రబాబు ముందు చూపు కారణంగా జలాశయాల్లో నీటిని నిల్వ చేయటం వల్ల క్లిష్ట పరిస్థితుల్ని సైతం ఎదుర్కోగలుగుతున్నామని చెప్పారు. జలవనరులపై జగన్ రెడ్డివి అవగాహన లేమి మాటలని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. రాయలసీమకు ద్రోహం చేసి ఇప్పుడు కపట ప్రేమ నటిస్తున్నారంటూ జగన్ రెడ్డి తీరును ఎండగట్టారు.

# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

**ఖాట్మండ్,(క్రైమ్ మిర్రర్):** నేపాల్‌లో బుధవారం ఉదయం అకస్మాత్తుగా ముంచుకొచ్చిన వరదలు అనేక మందిని పొట్టనపెట్టుకున్నాయి. 105 మంది భారతీయులు కూడా ఈ విపత్తులో గల్లంతయ్యారు. ఓ అంచనా ప్రకారం 1500 మంది గల్లంతయ్యారని అంటున్నారు. చైనాతో సరిహద్దుకు సమీపంలోని రసువా జిల్లాలోని భోటే కోశీ నదిలో ఒక్కసారిగా వరద పొటెత్తడంతో తీరంలోని అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో నేపాల్‌కు దిగువన ఉన్న బిహార్, యూపీ రాష్ట్రాలు కూడా అప్రమత్తమయ్యాయి. మరోవైపు, ఈ అకస్మిక వరదలకు కారణం ఏంటో తెలుసుకునేందుకు నేపాల్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ఆకస్మిక వరదలు కేవలం గంటల వ్యవధిలోనే విరుచుకుపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఒక్కసారిగా భారీ స్థాయిలో కుండపోత వర్షం కురిసినా, లేదా నదీప్రవాహానికి అడ్డుగా ఉండే కొండచరియలు విరిగి పడిన సందర్భాల్లో కూడా ఆకస్మిక వరదుల దిగువన ఉన్న ప్రాంతాలను ముంచెత్తుతాయి. కొండల్లోని మంచు కరగడంతో ఏర్పడే గ్లేషియల్ సరస్సులు అస్థిరమై ఒక్కసారిగా కిందకు దూసుకొచ్చిన సందర్భాల్లో కూడా లోతట్టు ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తుతాయి. అంతెత్తున ఉండే కొండల నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నీటి ప్రవాహానికి తన దారిలో ఉన్న అన్ని నిర్మాణాలను నేలమట్టం చేయగల శక్తి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, రసువా జిల్లాలో వర్షాలకు అవకాశం తక్కువని అక్కడి వాతావరణ శాఖ ముందే అంచనా వేసింది. కానీ నేపాల్‌కు ఎగువన ఉన్న





టిబెట్‌లో భారీ వర్షం కురిసిన విషయం శాటిలైట్ చిత్రాల్లో బయటపడ్డట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయమై తమను ముందస్తుగా హెచ్చరించడంలో చైనా విఫలమైందని ఇప్పటికే నేపాల్ జర్నలిస్టు ఒకరు నెట్టింట తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాలయాల్లో ఉన్న నేపాల్‌లో భారీ పర్వతాలు, వాటి నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నదులతో ఎల్లప్పుడూ ముప్పు పొంచి ఉంటుంది. ముఖ్యంగా వానాకాలంలో కురిసే వర్షాల కారణంగా కొండ కోనల్లో పోటెత్తే వరదలు చూస్తుండగానే మహోగ్రరూపం దాలుస్తాయి. ఇది చాలదన్నట్టు వాతావరణ మార్పులు పరిస్థితులను మరింత జటిలం చేస్తున్నాయి. భూతాపం పెరుగుతుండటంతో నేపాల్‌లోని కొండలపై మంచు కరిగిపోతోంది. హిమనదాలు కనుమరుగు అవుతున్నాయి. ఫలితంగా కొండలపై భారీ గ్లేషియల్ సరస్సులు ఏర్పడుతున్నాయి. కొండప్రాంతాలు సహజంగా అస్థిరంగా ఉంటాయి. ఇలాంటి ప్రాంతాల్లో కొండచరియుల విరిగిపడ్డా లేక కాస్త ఎక్కువ వర్షం కురిసినా సరస్సులు కట్టలు తెంచుకుని దిగువనున్న ప్రాంతాలను ముంచెత్తే అవకావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నేపాల్‌లో భారీ వర్షాలు అలజడి సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదలు ఊళ్లను ముంచెత్తుతున్నాయి. ఉధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపు నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పలు ఊళ్లు, బ్రిడ్జ్‌లు, ప్రాజెక్ట్‌లు నీటిలో కొట్టుకుపోయాయి. వరద బీభత్సం కారణంగా బుధవారం ఉదయం రసువా జిల్లాలో 1000 మంది నీటిలో కొట్టుకుపోయారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ

ప్రాతిపదికన సహాయ చర్యలు మొదలయ్యాయి. అధికారులు 15 హెలికాప్టర్లను రంగంలోకి దించారు. సహాయక సిబ్బంది బుసి, తుసు ప్రాంతాల్లో 20 మందిని రక్షించారు. గాయపడ్డ వారిని మచిలి ట్రైనింగ్ క్యాంప్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే వారు వెంటనే అక్కడినుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు ఇప్పటి వరకు 8 మృతదేహాలను నీటినుంచి స్వాధీనం చేసుకున్నారు.

# వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

**సోషల్ ఇంజనీరింగ్ నాటకాలకు తెర.. అప్రమత్తంగా ఉండాలన్న సిపి సజ్జన్నార్**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజినీరింగ్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/ డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు.



క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4 గురువారం 27-8-2026

ఇరాన్‌తో జరిగిన యుద్ధం, అంతర్జాతీయంగా వివిధ దేశాలతో అనుసరిస్తున్న విధానా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల సామాన్య పౌరులను చికాకు పెట్టిస్తోంది. ఇప్పటికే అక్కడ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యాసవర ధరలు కూడా పెరిగాయి. ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ఓ రకంగా చతికిలపడిందనే చెప్పాలి. ఈ అనుభవం రష్యాకు కూడా వచ్చింది. ఉక్రెయిన్‌పై దాడులు రష్యానూ దెబ్బతీసాయి. యుద్ధాలతో విజయం దక్కకపోగా... ఆర్థిక రంగంలో వైఫల్యాలలు తీవ్రమవుతున్నాయి.

కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు కూడా తోడయ్యాయి. అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చి వేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశియోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు

సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్ల వచ్చనే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరి స్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయట పడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగు పడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది. అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027

## రష్యాలో ఇంటెలిజెన్స్ చీఫ్ పర్యటన

### సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్య పర్యటన

వాషింగ్టన్: ఉక్రెయిన్-రష్యా మధ్య ఘర్షణలు తీవ్ర స్థాయిలో కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్యంగా దౌత్య పర్యటన చేపట్టారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నిన్న రష్యా లో అగ్రరాజ్య సైనిక విమానం ఒకటి ల్యాండ్ అవడం మిస్టరీగా మారిన సంగతి తెలిసిందే. ఆ విమానంలో వచ్చింది రాట్‌క్లిఫ్ అని తాజాగా బయటికొచ్చింది. రాట్‌క్లిఫ్ పర్యటనకు ముందు మాస్కోపై డ్రోన్లు, క్షిపణి దాడులు ఆపాలని ఉక్రెయిన్‌ను అమెరికా కోరింది. తమ సీనియర్ అధికారి ఒకరు రష్యాలో పర్యటించ నున్నారని గత సోమవారం అగ్రరాజ్యం నుంచి తమకు సమాచారం వచ్చిందని కీవ్ వెల్లడించింది. దాదాపు 8 గంటల పాటు సీఐఏ చీఫ్ మాస్కోలో ఉన్నట్లు విమానాల ట్రాకింగ్ డేటా తెలిపింది. అయితే, ఈ పర్యటనకు ఆయన సైనిక రవాణా విమానాన్ని ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా మిలిటరీ విమానం బోయింగ్ సి-17 గ్లోబ్‌మాస్టర్-3.. వ్నూకోవ్ విమానాశ్రయంలో దిగగానే దౌత్య నంబరు ప్లేట్లతో ఉన్న కాన్వాయ్ అక్కడకు చేరుకున్నట్లు పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ పర్యటనలో రాట్‌క్లిఫ్ ఎవరిని కలిశారన్నది మాత్రం తెలియరాలేదు. దీనిపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందించారు. ఆ విమానం గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని, క్రెమ్లిన్‌లో ఈ వారం అమెరికా ప్రతినిధులతో సమావేశాలకు సంబంధించి ప్రణాళికలు కూడా లేవని పేర్కొన్నారు. అటు అమెరికా సీఏఐ కార్యాలయం ఈ కథనాలపై స్పందించలేదు. ఉక్రెయిన్-రష్యా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న వేళ సీఐఏ చీఫ్ మాస్కోకు రావడం చర్చనీయాంశమైంది. ఆయన ఎందుకొచ్చా రన్న దానిపై అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇరాన్‌ను ఒంటరి చేయడమే లక్ష్యంగా అమెరికా 'ఆపరేషన్ ఎకనమిక్ అవుట్‌కాస్ట్'ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అంటే టెహ్రాన్‌తో వ్యాపారం సాగించే సంస్థలు, దేశాలను లక్ష్యంగా చేసుకుని పలు ఆంక్షలు విధించనుంది. ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామిగా ఉంది. మరోవైపు, నాటో సభ్య దేశంలో రష్యా దాడి చేసే అవకాశం ఉందని అమెరికా నిఘా సంస్థ ఇటీవల హెచ్చరించింది. నాటో దేశంపై మాస్కో సైబర్ దాడులు, కోవర్ట్ ఆపరేషన్‌లు లేదా చిన్న స్థాయి సైనిక దురాక్రమణ చేపట్టే ప్రమాదం ఉన్నట్లు తెలిపింది. దాని గురించి చర్చించేందుకు సీఐఏ చీఫ్ వచ్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. సీఐఏ అధిపతులు ఇలా రష్యాలో దౌత్య పర్యటనలు చేపట్టడం తొలిసారి కాదు. బైడెన్ హయాంలో 2021 నవంబరులో నాటి సీఐఏ చీఫ్ విలియం బర్న్స్ మాస్కోలో పర్యటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధానికి రష్యా సన్నాహాలు చేస్తోన్న సయమంలో ఆ పర్యటన చోటుచేసుకుంది. నాడు సీఐఏ డైరెక్టర్ నేరుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం జరిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయితే, అగ్రరాజ్యం మాటను పెడచెవిన పెట్టిన మాస్కో.. 2022 ఫిబ్రవరిలో కీవ్‌పై సైనిక చర్య ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

### అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలు విధించిన కెనడా



అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమవుతోంది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించింది. 27.6 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన.. 700లకు పైగా అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ దేశ పరిశ్రమల శాఖ మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపేన్ ప్రకటించారు. 25 శాతం సుంకాలు ఉన్న వస్తువుల్లో గృహోపకరణాలు, జున్ను వంటి పాల ఉత్పత్తులు, చేపలు, సముద్రపు ఆహారం వంటివి ఉన్నాయి. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులతో పాటు ఫర్నిచర్, వస్త్రాలకు అత్యధికంగా 50 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులు, ఉత్పత్తులపై 15, 25 శాతం చొప్పున ప్రతిసుంకాలు విధించింది. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ తాజా ప్రకటన వెలువడింది. అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలతో పాటు, దేశీయ వ్యాపారాలు, కార్మికుల కోసం కెనడా 7.5 బిలియన్ కెనడియన్ డాలర్లతో సహాయ ప్యాకేజీని ప్రకటించింది. 'అమెరికా ప్రతిపాదించిన కొత్త నిబంధనలు కెనడా ప్రయోజనాలకు అనుకూలంగా లేవు. కెనడా నుంచి ఎక్కువ ఆశిస్తున్న అగ్రరాజ్యం.. ప్రతిఫలంగా మాకు చాలా తక్కువ వనరులను ఇస్తోంది. అందువల్లే మా కార్మికులు, వ్యాపారాలు, వ్యూహాత్మక రంగాలు.. జాతీయ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండేందుకు ఆ దేశంతో చర్చలు నిలివేశాం' అని కెనడా ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కెనడా దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటోందని మరోవైపు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ఆరోపించింది. తాజా సుంకాలతో ట్రంప్ దాని దోపిడీకి ముగింపు పలికారని తెలిపింది. వివక్షపూరితమైన ఆ దేశ వాణిజ్య పద్ధతులను ఇకపై తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. 'చర్చల సమయంలో ఉక్కు, అల్యూమినియం, కలప ఇతర వస్తువులపై భారీ తగ్గింపులు చేపట్టడానికి హామీ ఇచ్చాం. ప్రపంచంలోని ఏ దేశానికీ ఇవ్వని ప్రాధాన్యతను కెనడాకు ఇచ్చాం. అయినప్పటికీ ఒప్పందం నుంచి వైదొలిగారు. చర్చలకు బదులుగా ప్రతీకారాన్ని ఎంచుకున్నారని పేర్కొంది.

## ఆర్థికపతనం దిశగా ..అమెరికా ఫస్ట్ నినాదం !

దేశంలో సగటు పౌరులు ట్రంప్‌ను ఎన్నుకున్నందుకు బాధ పడుతున్నారు. ప్రపంచంతో సక్రమమైన సంబంధాలు కోల్పోవడంతో వారు అనేక రంగాల్లో ఇబ్బందులు పడుతున్నారు.వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ట్రంప్ కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి. ఇవన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా అమెరికాను కూడా ముంచుతున్నాయి. అయినా ట్రంప్ ఇవేవీ గమనించడం లేదు. వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా అనుమానాలు బయలుదేరాయి. లేక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది. అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది వేరుగా చర్చించుకోవాల్సిన అవసరం లేదు. నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను



అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారు లలో అత్యధికులు విదేశీ

ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇదంతా కూడా వాణిజ్య విధానాల కారణంగానే అని చెప్పుకోవాలి. వివిధ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్వేచ్ఛా వాణిజ్యం దెబ్బతింది. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది. 2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది. అమెరికాకు ఈ రుణ దుస్థితి దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు మరింత దిగజార్చా యని అమెరికన్‌లే గగ్గోలు పెడుతున్నారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారని అనేకులు వాపోతున్నారు. అమెరికా ఫస్ట్ నినాదం ఇప్పుడు ఆర్థిక పనం దిశగా సాగుతోంది.

## పెట్టుబడుల పందెమా.. దేశ ఆర్థిక వ్యవస్థకు అద్దమా?

**ఒకప్పుడు షేర్ మార్కెట్ అంటే పెద్ద వ్యాపారులు, బ్రోకర్లు, ఆర్థిక నిపుణులకే పరిమితమైన ప్రపంచం అనే భావన ఉండేది. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చేతిలో స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ ఉంటే చాలు.. కొన్ని నిమిషాల్లోనే డీమ్యాట్ ఖాతా తెరిచి షేర్ల కొనుగోలు, విక్రయాలు చేసే పరిస్థితి ఏర్పడింది.**

చిన్న ఉద్యోగి నుంచి విద్యార్థి వరకు, గృహిణి నుంచి వ్యాపారి వరకు స్టాక్ మార్కెట్ వైపు అడుగులు వేస్తున్నారు. ఈ మార్పు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త పెట్టుబడి సంస్కృతికి సంకేతం. అయితే, స్టాక్ మార్కెట్‌ను సంపద సృష్టించే సాధనంగా చూడాలా? లేక రాత్రికి రాత్రే కోటీశ్వరుడిని చేసే జూదంగా భావించాలా? అనే ప్రశ్నకు సమాజం సరైన సమాధానం కనుగొనాల్సిన సమయం వచ్చింది.



**మార్కెట్ అంటే కేవలం సెన్సెక్స్ కాదు**

స్టాక్ మార్కెట్ పెరిగిందంటే దేశం మొత్తం ధనవంతమైందని, మార్కెట్ పడిపోయిందంటే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని భావించడం సరైంది కాదు. స్టాక్ మార్కెట్ అనేది ప్రధానంగా కంపెనీలపై పెట్టుబడిదారుల విశ్వాసానికి సూచిక. దేశంలోని పరిశ్రమలు, బ్యాంకులు, ఐటీ సంస్థలు, ఔషధ కంపెనీలు, మౌలిక సదుపాయాల రంగం ఎలా ముందుకు సాగుతున్నాయనే అంచనాలకు ఇది ప్రతిబింబం. కానీ మార్కెట్‌లో జరిగే ప్రతి పెరుగుదల వెనుక వాస్తవ ఆర్థికాభివృద్ధి మాత్రమే ఉండదు. కొన్నిసార్లు అంతర్జాతీయ పరిణామాలు, వడ్డీ రేట్లు, యుద్ధ పరిస్థితులు, ముడి చమురు ధరలు, విదేశీ పెట్టుబడిదారుల కొనుగోళ్లు లేదా అమ్మకాలు కూడా భారీ ప్రభావం చూపుతాయి. అందుకే మార్కెట్‌ను అర్థం చేసుకోకుండా కేవలం సూచీలు చూసి పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం.

**యువతలో పెరుగుతున్న ట్రేడింగ్ మోజు**

ఇటీవల కాలంలో యువతలో ట్రేడింగ్‌పై ఆసక్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఇంట్రాడే ట్రేడింగ్, ఫ్యూచర్స్, ఆప్షన్స్ వంటి అధిక రిస్క్ పెట్టుబడులు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో కనిపించే కొందరు వ్యక్తులు "ఇంత పెట్టి అంత సంపాదించాం" అంటూ చూపించే విజయగాథలు మరింత మందిని మార్కెట్ వైపు లాగుతున్నాయి. కానీ అక్కడ కనిపించని విషయం ఒక్కటే --- నష్టపోయిన వారి కథలు. ఒక రోజు లాభం వచ్చిందని ప్రతిరోజూ అదే జరుగుతుందని అనుకోవడం మార్కెట్‌లో అత్యంత ప్రమాదకరమైన ఆలోచన. అప్పు తీసుకుని పెట్టుబడి పెట్టడం, అత్యవసర అవసరాలకు ఉంచుకున్న డబ్బును ట్రేడింగ్‌లో పెట్టడం, వదంతుల ఆధారంగా షేర్లు కొనడం వంటి చర్యలు కుటుంబాల ఆర్థిక భద్రతను ప్రమాదంలోకి నెట్టవచ్చు.

**పెట్టుబడి.. ట్రేడింగ్ రెండూ ఒకటే కాదు**

ఇక్కడ సామాన్య పెట్టుబడిదారుడు అర్థం చేసుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఉంది. పెట్టుబడి ఒకటి.. ట్రేడింగ్ మరొటి. దీర్ఘకాలికంగా మంచి వ్యాపార సామర్థ్యం, పారదర్శకత, భవిష్యత్ అవకాశాలు ఉన్న కంపెనీలలో పరిశీలించి పెట్టుబడి పెట్టడం ఒక విధానం. కానీ రోజువారీ ధరల మార్పులను అంచనా వేసి వేగంగా కొనుగోలు, విక్రయాలు చేయడం పూర్తిగా భిన్నమైన ప్రక్రియ. ట్రేడింగ్‌లో లాభం ఎంత వేగంగా వస్తుందో, నష్టం కూడా అంతే వేగంగా రావచ్చు. అందుకే మార్కెట్‌లోకి వచ్చే ప్రతి ఒక్కరూ తమ ఆదాయం, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ భరించే సామర్థ్యం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

**సోషల్ మీడియా గురువులపై అప్రమత్తత అవసరం**

ఈ రోజుల్లో స్టాక్ మార్కెట్ కంటే వేగంగా పెరుగుతున్న మరో రంగం "ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లుయెన్సర్ల" ప్రపంచం. యూట్యూబ్ వీడియోలు, టెలిగ్రామ్ గ్రూపులు, వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా "ఈ షేర్ కొనండి.. రేపు భారీ లాభం" అనే సూచనలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. సామాన్య పెట్టుబడిదారులు ఇలాంటి మాటలను గుడ్డిగా నమ్మడం ప్రమాదకరం. పెట్టుబడి నిర్ణయం ఒకరి వీడియో చూసి తీసుకునే విషయం కాదు. కంపెనీ పరిస్థితి, అప్పులు, లాభాలు, వ్యాపార భవిష్యత్, మార్కెట్ పరిస్థితులు వంటి అంశాలను పరిశీలించే అలవాటు పెరగాలి.

**మార్కెట్‌లో నియంత్రణ ఎంత ముఖ్యమో.. అవగాహన అంతకంటే ముఖ్యం**

స్టాక్ మార్కెట్‌లో మోసాలు, తప్పుడు ప్రచారం, అంతర్గత సమాచారం దుర్వినియోగం వంటి సమస్యలను నియంత్రించేందుకు వ్యవస్థలు ఉన్నప్పటికీ, ప్రతి పెట్టుబడిదారుడిని రక్షించడం ఒక్క నియంత్రణ సంస్థ వల్ల సాధ్యం కాదు. పెట్టుబడిదారుడిలో కూడా ఆర్థిక అవగాహన పెరగాలి. పాఠశాల స్థాయి నుంచే పొదుపు, పెట్టుబడి, వడ్డీ, ద్రవ్యోల్బణం, రిస్క్ వంటి అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో.. దాన్ని సరైన విధంగా నిర్వహించడం కూడా అంతే ముఖ్యమని యువతకు నేర్పాలి.

**దేశ ఆర్థిక ప్రగతిలో మార్కెట్ పాత్ర**

సరైన విధంగా పనిచేసే స్టాక్ మార్కెట్ దేశ అభివృద్ధికి కీలకంగా మారుతుంది. కంపెనీలు ప్రజల నుంచి పెట్టుబడులను సమీకరించి వ్యాపారాలను విస్తరించగలవు. కొత్త పరిశ్రమలు ఏర్పడతాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఆవిష్కరణలకు పెట్టుబడులు లభిస్తాయి. అంటే, స్టాక్ మార్కెట్ అనేది కేవలం కొందరి సంపాదన కోసం ఉన్న వ్యవస్థ కాదు. సరైన నియంత్రణ, పారదర్శకత, బాధ్యతాయుత పెట్టుబడులతో అది దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన మూలధనంగా మారుతుంది.

**అత్యాశకు బ్రేక్.. అవగాహనకు యాక్సిలేటర్!**

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేవారికి అత్యంత పెద్ద శత్రువు భయం మాత్రమే కాదు.. అత్యాశ కూడా. మార్కెట్ పడిపోయినప్పుడు భయంతో అమ్మేయడం, పెరుగుతున్నప్పుడు అత్యాశతో విచక్షణ లేకుండా కొనడం --- ఈ రెండు నిర్ణయాలు నష్టాలకు దారి తీసే అవకాశముంది.

**అందుకే పెట్టుబడికి ముందు ఒక ప్రశ్న వేసుకోవాలి:**

"నేను ఈ కంపెనీలో పెట్టుబడి పెడుతున్నానా? లేక కేవలం ధర పెరుగుతుందనే ఆశతో డబ్బు పెడుతున్నానా?"

ఈ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగితే పెట్టుబడిదారుడి ప్రయాణం మరింత బాధ్యతాయుతంగా మారుతుంది.

**సంపాదనకు అవకాశం.. కానీ షార్ట్‌కట్ కాదు!**

స్టాక్ మార్కెట్ సంపద సృష్టించడానికి ఒక అవకాశం. కానీ అది మాయా యంత్రం కాదు. జ్ఞానం లేకుండా పెట్టుబడి పెడితే లాభం కంటే నష్టం ఎక్కువ కావచ్చు. సమాచారం సేకరించడం, ఓపికగా ఉండడం, రిస్క్‌ను అర్థం చేసుకోవడం, అవసరమైతే నమోదిత నిపుణుల సలహా తీసుకోవడం వంటి జాగ్రత్తలు అవసరం.

మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం తప్పు కాదు.

అర్థం చేసుకోకుండా పెట్టుబడి పెట్టడమే అసలు ప్రమాదం. నేటి యువత చేతిలో మొబైల్ ఉంది. ఆ మొబైల్‌లోనే మార్కెట్ కూడా ఉంది. ఒక క్లిక్‌తో పెట్టుబడి పెట్టే అవకాశం వచ్చిన ఈ కాలంలో, అదే క్లిక్‌తో జీవితాంతం సంపాదించిన డబ్బును ప్రమాదంలో పడేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిదే. స్టాక్ మార్కెట్‌ను జూదంలా కాకుండా, జ్ఞానంతో కూడిన పెట్టుబడి వేదికగా ఉపయోగించగలిగినప్పుడే వ్యక్తిగత సంపదతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తు కూడా మరింత బలపడుతుంది.

# దళితుల భూమిని కబ్జా చేసేందుకు యత్నం..
# అడ్డుకున్న వ్యక్తిపై హత్యాయత్నం ఆరోపణ

## సీఎంవోకు సంబంధాలు ఉన్నాయని బెదిరింపులు..
## బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
## మాల కులాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్ డిమాండ్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని సర్వే నంబర్ 743లో వంశపారంపర్యంగా వస్తున్న దళితుల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని మాల కులాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్ ఆరోపించారు. భూమిని కాపాడుకునేందుకు ప్రయత్నించిన పంబళ్ల సుధాకర్‌పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. బుధవారం మాల, దళిత ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి సర్వే నంబర్ 743లోని భూమిని చెరుకు సుధాకర్, మంత్రి నరసింహ, పాత్కుల శ్రీశైలం తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను సహించేది లేదన్నారు. భూమి తమదేనని ప్రశ్నించినందుకు పంబళ్ల సుధాకర్‌పై దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. బాధితుల వివరాల ప్రకారం.. పంబళ్ల సుధాకర్ కుటుంబానికి సర్వే నంబర్ 743లో మొత్తం 3 ఎకరాల 38 గుంటల భూమి ఉన్నట్లు తెలిపారు. హైవే నిర్మాణం కారణంగా 20 గుంటల భూమి కోల్పోగా, ప్రస్తుతం 3 ఎకరాల 18 గుంటల భూమి మిగిలి ఉందని చెప్పారు. ఈ భూమిని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనుముల శ్రీధర్‌రెడ్డి, జంగయ్య తదితరులు అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. భూమిలో జరుగుతున్న పనులను అడ్డుకుని, తన భూమిని ఎందుకు ఆక్రమిస్తున్నారని ప్రశ్నించడంతో తనపై దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని పంబళ్ల సుధాకర్ తెలిపారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి తప్పించుకుని బయటకు వచ్చి 100కు డయల్ చేసినట్లు చెప్పారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల, దళిత సంఘాల నాయకులు పోలీసులను కోరారు. దళితుల భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పంబళ్ల సుధాకర్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎనుముల శ్రీధర్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. కల్వకుర్తి డీఎస్పీ వెంకట్‌రెడ్డి వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. దళితుల భూముల రక్షణకు రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం డీఎస్పీ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, ఆనంద్, టీఆర్ఎస్వీ నాయకులు వట్టేపు కిషోర్, ముత్యాల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు శేఖర్, బాలస్వామి, నరసింహ, నందు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతిక


### జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, పట్వారీ శశిధర్





**కూకట్ పల్లి, ఆగస్టు 26 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్‌లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం, సేవా స్ఫూర్తికి ప్రతీకలని అన్నారు. ఆయన చూపిన మార్గం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో శాంతి, సామరస్యం మరింత బలోపేతమవుతాయని తెలిపారు. మత సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించే ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మత పెద్దలు గౌస్ భాయ్, ఇస్మాయిల్, ఖైసర్, నవాజ్, షౌకత్ అలీ మున్నా, రెహ్మన్, మున్నా, అలాగే శ్రీను నాగభూషన్, నారాయణ, రవీందర్, లక్ష్మణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, టీం పట్వారీ సభ్యులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595


# ఘనంగా మదర్ థెరిసా 116వ జన్మదిన వేడుకలు

### ద్వారకుంట బస్ ప్రమాద మృతులకు, క్షతగాత్రులకు క్రైస్తవ నాయకుల సంతాపం



**కోదాడ: ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్ :** స్థానిక కోదాడ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో క్రైస్తవ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న అవార్డు గ్రహీత సెయింట్ మదర్ థెరిసా 116వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ యేసయ్య ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ, మదర్ థెరిసా చిన్నతనంలోనే తన జీవితాన్ని ప్రభువుకు సమర్పించుకుని, అనాథలు, నిరుపేదలు, నిరాశ్రయులు, కుష్ఠురోగుల మధ్య విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రపంచవ్యాప్తంగా ఆమె చేసిన సేవలను గుర్తించి అనేక దేశాలు వివిధ అవార్డులతో సత్కరించాయని తెలిపారు. ముఖ్యంగా భారతదేశం ఆమెకు భారతరత్న అవార్డును అందించి గౌరవించిందని పేర్కొన్నారు. క్రైస్తవ నాయకులు శాంతవర్ధన్, కాపుగల్లు ప్రసాద్ మాట్లాడుతూ మదర్ థెరిసా పేదలు, అనాథలు, కుష్ఠురోగుల మధ్య చేసిన నిస్వార్థ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. అనంతరం ద్వారకుంట గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. పాస్టర్ యేసయ్య ప్రమాద మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, క్షతగాత్రుల కోసం ప్రార్థించారు. తదుపరి మదర్ థెరిసా 116వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం పాస్టర్ సుందర్ రావు ప్రార్థనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కో-ఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి యేసయ్య, క్రైస్తవ నాయకులు శాంతవర్ధన్, కాపుగల్లు ప్రసాద్, పాస్టర్లు సుందర్ రావు, ప్రభుదాస్, మోసెస్, పాండు, కరుణ, సమీరా, ఎలిసిమ్మ, శీబాషాలని తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిహెచ్ రాకేష్ నియామకం

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

**హైదరాబాద్,క్రైమ్ మిర్రర్:-** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ,రజక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరాజు రాజేష్ కుమార్ వనపర్తి హాజరయ్యారు.జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా నియామకాలు జరిగాయి అందులోభాగంగా జిల్లా కార్యదర్శిగా తిప్పరాజు కృష్ణ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిహెచ్ రాకేష్,జిల్లా యూత్ అధ్యక్షులుగా సిహెచ్. బాలకృష్ణ,అంబర్ పేట అధ్యక్షులుగా సోమరాజు రాజు లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా అధ్యక్షులు కొండ్రాతి రమేష్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశానుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర , జిల్లా కమిటీల తరపున నూతన సభ్యులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల అర్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకటేష్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాచుపూర్ వెంకటయ్య,అక్కెనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఈద్ మిలాద్ ఉన్ నబీ ర్యాలీలు

### జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు.. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

### పోలీసు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించారన్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 26: ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ర్యాలీలు ప్రశాంతంగా ముగిశాయి. ర్యాలీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల ద్వారా బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పర్యవేక్షించారు. సంబంధిత పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు పలు సూచనలు చేశారు. ర్యాలీల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా విధులు నిర్వహించారని ఎస్పీ తెలిపారు. ర్యాలీలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ముస్లిం మత పెద్దలు, నిర్వాహకులు, జిల్లా ప్రజలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్ :** విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన హుజూర్ నగర్ లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్నగర్ పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు వెన్నబోయిన ఉదయ్ (39) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారని బుధవారం ఉదయం మటన్ మార్కెట్ పరిధిలోని గుండా గోపి ఇంటి నిర్మాణం వద్ద బిల్డింగ్ నిర్మాణ పని చేస్తుండగా ఉదయ్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు .అనంతరం ఉదయ్ మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. భార్య వెన్నబోయిన పుణ్యవతి పిర్యాదు మేర ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి విచారణ నిర్వహించారు.

# దోరకుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..
# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి..

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం






**కోదాడ ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్:** సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలోని హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దోరకుంట సమీపంలో కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికులు మార్గమధ్యంలోనే ప్రమాదా నికి గురై ప్రాణాలు కోల్పోవ డం హృదయవిదారకమని పేర్కొన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలు ఈ అపార విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు సకాలంలో మెరుగైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద ఘటనపై అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, క్షతగాత్రులను అవసరమైతే మెరుగైన వైద్యం అందించే ఆసుపత్రులకు తరలించాలని మంత్రి, ఎమ్మెల్యే ఆదేశించారు.



## రిలీఫ్ మెడికల్ షాప్ నీ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,క్రైమ్ మిర్రర్:-** బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ రంగపురం సర్వీసు రోడ్డు లో మహ్మద్ ముబీన్ అధ్వర్యంలో నూతనంగా ఎర్పాటు చేసిన రిలీఫ్ మెడికల్ షాప్ నీ ప్రారంబించిన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ,బీబీనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఅప్షన్ సభ్యులు ఎండీ అక్బరు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్,వార్డు సబ్యులు బుర్రి సుదర్శన్,సోమ శివకుమార్,ఆకుల రవి,కాసుల మహెష్ గౌడ్ ,ఫరీద్ ,కాసుల రఘునందన్ గౌడ ,ఎండీ .మెయిన్ ,పొట్ట నవీన్ ,ఎలుగుల నరేందర్ ,పంజాల సందీప్ ,ఎండీ పాషా , అశోక్ చారి ,బింగి చంద్ర శేకర్ యాదవ్ ,షోయబ్, నాని ,నితిన్ ,తదితరులు పాల్గోన్నారు.


## ప్రశాంతి హిల్స్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వరికుప్పల శివ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా వరికుప్పల శివను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వరికుప్పల శివ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు సంతోషిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని తెలుపుతూ, నాకు అధ్యక్ష పదవి అప్పచెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ సంతోష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు సుభాన్ యాదవ్, స్టేట్ సెక్రెటరీ సామిడి చెరణ్ రెడ్డి, నాకు సహకరించిన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కెఎల్ఆర్, తెలంగాణ పిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా తిప్పరాజు కృష్ణ నియామకం

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి



**హైదరాబాద్,క్రైమ్ మిర్రర్:-** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ,రజక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరాజు రాజేష్ కుమార్ వనపర్తి హాజరయ్యారు. జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా నియామకాలు జరిగాయి అందులోభాగంగా జిల్లా కార్యదర్శిగా తిప్పరాజు కృష్ణ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిహెచ్ రాకేష్,జిల్లా యూత్ అధ్యక్షులుగా సిహెచ్. బాలకృష్ణ,అంబర్ పేట అధ్యక్షులుగా సోమరాజు రాజు లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా అధ్యక్షులు కొండ్రాతి రమేష్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశానుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర , జిల్లా కమిటీల తరపున నూతన సభ్యులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల అర్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకటేష్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాచుపూర్ వెంకటయ్య,అక్కెనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఆర్ అండ్ ఆర్ కాలనీలో తొలి గృహప్రవేశం: హాజరైన జి.ఎం రాధాకృష్ణ





**రామకృష్ణాపూర్ ఆగస్టు 26 (క్రైమ్ మిర్రర్) :** సింగరేణి కేకే ఓసిపి ప్రాజెక్టు ముంపు ప్రాంతమైన దుబ్బగూడెం వాసుల కోసం యాజమాన్యం ప్రత్యేకంగా కేటాయించిన సింగరేణి ఆర్ అండ్ ఆర్ కాలనీలో బుధవారం తొలి గృహప్రవేశ మహోత్సవం వైభవంగా జరిగింది. కాలనీలో కేటాయించిన రెండు గుంటల స్థలంలో నూతనంగా నిర్మించుకున్న ఇంట్లోకి సిలైతుల శ్రీనివాస్ – చైతన్య దంపతులు శాస్త్రోక్తంగా గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహ ప్రవేశం చేసిన శ్రీనివాస్ – చైతన్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన దంపతులు జి.ఎం కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తమ ఇంటి ప్రారంభోత్సవానికి స్వయంగా జి.ఎం విచ్చేయడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మౌలిక వసతుల పరిశీలన గృహప్రవేశ కార్యక్రమం అనంతరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో సింగరేణి యాజమాన్యం చేపడుతున్న మౌలిక వసతుల నిర్మాణ పనులను జి.ఎం రాధాకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలోని అంతర్గత రహదారులు, మంచినీటి బోరు పంపుల పనితీరును స్వయంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దనపల్లి ఎంపీటీసీ కొండబత్తుల రామచందర్, కాసిపేట ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు కుంట శేఖర్, పులికోట వంశీలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, సింగరేణి అధికారులు మరియు దుబ్బగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్అండ్ఆర్ కాలనీలో నూతన గృహప్రవేశానికి హాజరైన జిఎం ఎన్.రాధాకృష్ణ

**మందమర్రి టౌన్ ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా కేకే ఓసిపి ముంపు ప్రాంతమైన దుబ్బగూడెం వాసుల కోసం కేటాయించిన సింగరేణి ఆర్ అండ్ ఆర్ కాలనీలో బుధవారం తొలి గృహప్రవేశ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ హాజరై నూతన గృహ ప్రవేశం చేసిన శ్రీనివాస్ – చైతన్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమం అనంతరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో సింగరేణి యాజమాన్యం చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణాలను, అంతర్గత రహదారులను మంచినీటి బోరు పంపులను వారు పరిశీలించారు. అనంతరం నూతన దంపతులు జిఎం ఎన్ రాధాకృష్ణ ను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఇంటి ప్రారంభోత్సవానికి జిఎం స్వయంగా విచ్చేయడం పట్ల నూతన దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దనపల్లి ఎంపీటీసీ కొండబత్తుల రామచందర్, కాసిపేట ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు కుంట శేఖర్, పులికోట వంశీలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, దుబ్బగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బార్‌లో సిబ్బందిపై కత్తితో దాడికి యత్నం

### స్కూటీపై పరారైన నిందితులు

### నిందితుల కోసం నార్సింగి పోలీసుల గాలింపు




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లలమ్మ గార్డెన్, పైప్‌లైన్ రోడ్డులో ఉన్న ట్యాగెస్పో బార్‌లో మంగళవారం అర్ధరాత్రి సమయంలో సిబ్బందిపై దాడికి యత్నించిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం రాత్రి సుమారు 11:45 గంటలకు ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు బార్‌కు వచ్చి బీర్ కావాలని అడిగారు. అయితే మద్యం సర్వ్ చేసే అనుమతించిన సమయం ముగిసిందని, పార్సిల్ లేదా టేక్‌అవే మాత్రమే ఇవ్వగలమని సిబ్బంది తెలిపారు. బార్‌లోనే మద్యం సేవించేందుకు వారు పట్టుబట్టడంతో సిబ్బంది నిరాకరించి బయటకు వెళ్లాలని సూచించారు. అనంతరం ముగ్గురు వ్యక్తులు బార్ బయటకు వెళ్లి మరో వ్యక్తికి ఫోన్ చేసి అక్కడికి రావాలని కోరారు. సుమారు 10 నిమిషాల తర్వాత మరో వ్యక్తి తల్వార్‌తో బార్ వద్దకు వచ్చి సిబ్బందిపై దాడికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. సిబ్బంది అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఇరువర్గాల మధ్య తోపులాట, ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో తల్వార్ వంగిపోయినట్లు సమాచారం. ఈ ఘర్షణలో బార్ సిబ్బంది శ్రవణ్‌కు స్వల్ప గాయాలు కాగా, మహేశ్ అరచేతికి రక్తస్రావంతో కూడిన చిన్న గాయం అయినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారికి వైద్య సహాయం అందించారు. ఘటన అనంతరం నిందితులు స్కూటీపై అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నార్సింగి పోలీసులు నిందితుల గుర్తింపు, ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## 'సర్' భాగంగా నేడు వార్డు సభలు

### వార్డు సభల విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి : డిసి సమ్మయ్య



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా బడంగ్పేట్ సర్కిల్ నేడు బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయం, చల్ల లింగారెడ్డి స్కూల్ మీర్పేట్, మీర్పేట్ వార్డు కార్యాలయం, టిఆర్ఆర్ కాలేజ్ మీర్పేట్, యుపిఎస్ అల్మాస్గూడ, లైసియం స్కూల్ మీర్పేట్, రత్న గ్రామర్ స్కూల్ మీర్పేట్, మరియు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ బడంగ్పేట్ లో వార్డు సభలు నిర్వహించనున్నట్లు బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ వార్డు సభలో కొత్త ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శనతో పాటు ఓటర్లకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసేందుకు అందుబాటులో బిఎల్ఓ, బిఎల్ఎలు ఉంటారని, ఓటర్లు వార్డు సభకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలు, అభ్యంతరాలు, సూచనలు అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాగే నో మ్యాపింగ్ మరియు డిసెపెన్సీ ఇన్ మ్యాపింగ్ నోటీసులు అందుకున్న ఓటర్లు, ఎన్నికల కమిషన్, తెలంగాణ వారు సూచించిన 12 ఆమోదయోగ్యమైన పత్రాలలో ఏదైనా ఒక పత్రాన్ని తీసుకువచ్చి సంబంధిత అధికారులకు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.

# 22ఏ భూముల సమస్యపై ఉధృత పోరాటానికి సిద్ధం

ప్రజల పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చడం అన్యాయం: మాధవరం కృష్ణారావు

ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం..అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి...గుదిబండగా మారకూడదు..మాజీ మంత్రి హరీష్ రావు





**కూకట్‌పల్లి, ఆగస్టు 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎన్‌ఆర్‌ఎస్‌ఏ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 22ఏ భూముల సమస్యపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ తదితరులు పాల్గొని బాధితులతో భూసమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తూ, అన్ని చట్టబద్ధమైన ఆధారాలు కలిగి ఉన్న ప్రజల ఆస్తులను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. 22ఏ జాబితాలో చేర్చిన భూముల కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. తమ భూములకు సంబంధించిన పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తమ ఆస్తులను విక్రయించుకోలేక, బదలాయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే తాను ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని తెలిపారు.

**ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి**

జయప్రకాశ్ నారాయణ్ లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా ఉండాలి.. కానీ ప్రజలకు గుదిబండగా మారకూడదు" అని అన్నారు. అన్ని చట్టబద్ధమైన ఆధారాలు ఉన్న భూములను 22ఏ జాబితాలో ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. భూముల విషయంలో ప్రజలను అనవసరమైన ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. అధికారులు కూడా సమస్యను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో మౌలిక వసతుల అభివృద్ధి హరీశ్‌రావు మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, పార్కులు, ప్రజా రవాణా, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలిచామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా ప్రజల భూముల విషయంలో వివాదాలకు దారితీసే నిర్ణయాలు తీసుకుంటోందని నాయకులు విమర్శించారు. 22ఏ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, 22ఏ జాబితాలో చేర్చిన భూములను సమగ్రంగా పరిశీలించాలని నాయకులు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన పట్టా భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఐక్యంగా పోరాడతామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబేహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు తదితర శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, భూ బాధితులు పాల్గొన్నారు.

# కృష్ణానాయక్ ఖబర్దార్.. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే ఊరుకోం

వీధి కుక్కలా మొరగడం మానుకో.నీ స్థాయి తెలుసుకో

ముందు నీ గతం చెప్పు.ఆ తర్వాత ఎమ్మెల్యేపై మాట్లాడు

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై నోరుపారేసుకుంటే రాజకీయంగా తగిన బుద్ధి చెబుతాం

కాంగ్రెస్ నేతల ఘాటు హెచ్చరిక




**వనపర్తి ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్:** ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యేను విమర్శించే ముందు తమ నాయకుల గత చరిత్రను గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు. బుధవారం వనపర్తి డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ. వీధి కుక్కలా మొరిగే కృష్ణానాయక్.. ఖబర్దార్ గిరిజన సమాజ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై మరోసారి నోరు పారేసుకుంటే ఊరుకునేది లేదనీ, రాజకీయంగా గట్టిగా బుద్ధి చెబుతాం" అంటూ పెద్దగూడెం తండా సర్పంచ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్యా నాయక్, వనపర్తి మండల అధ్యక్షులు రవి నాయక్, అంకాయపల్లి సర్పంచ్ ఆంజనేయులు నాయక్ తదితరులు తీవ్ర స్థాయిలో హెచ్చరిక చేశారు. ఎవరు ఎక్కువ కమీషన్ ఇస్తే వారికి పనులు కట్టబెట్టి, కమీషన్లకు కక్కుర్తిపడిన చరిత్ర మీ నాయకులదనీ, గిరిజన సమాజాన్ని గత పాలకులకు తాకట్టు పెట్టిన దగుల్బాజీ రాజకీయాలు ఎవరు చేశారో ప్రజలకు తెలుసు" అని వారు మండిపడ్డారు కృష్ణానాయక్.. మాట్లాడే ముందు నీ గతాన్ని గుర్తు తెచ్చుకో. నీ స్థాయి ఏమిటో తెలుసుకో. ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆరోపణలు చేసే నైతిక హక్కు నీకు ఉందా అని ప్రశ్నించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో సర్పంచ్‌ల పేరుతో రూ.60 లక్షలు కాజేశారనే ఆరోపణలపై ముందుగా కృష్ణానాయక్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో గిరిజనుల కోసం కేటాయించిన ఎస్టీ నిధులు ఎలా ఖర్చయ్యాయో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు లెక్క చెప్పాలని వారు సవాల్ విసిరారు. "పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదనీ, ఇప్పుడు ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యేపై అవాకులు, చవాకులు పేలుతున్నారనీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారనీ, మీ రాజకీయ బండారం ప్రజల ముందు బయటపడింది" అని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఎమ్మెల్యే మేఘారెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని అన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై ఆరోపణలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని చూస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. "కమీషన్ల రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ మీరే.. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసే ముందు మీ గతాన్ని ప్రజల ముందు పెట్టండి. గిరిజనుల కోసం పనిచేస్తున్న నాయకుడిపై బురదజల్లితే ప్రతి ఆరోపణకు అదే స్థాయిలో సమాధానం ఇస్తాం" అని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఇకపై సహించేది లేదని, రాజకీయంగా గట్టిగా ఎదుర్కొంటామని కాంగ్రెస్ నాయకులు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్యా నాయక్, అంకాయపల్లి తండా సర్పంచ్ ఆంజనేయులు నాయక్, వనపర్తి మండల అధ్యక్షుడు రవి నాయక్, చిగురుచెట్టు తండా మాజీ సర్పంచ్ రాధాకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



గండిపేట(క్రైమ్ మిర్రర్): బాలాజీ మిఠాయి బండార్ సమీపంలోని కాలనీలో చాలా కాలంగా పాడైపోయిన వర్షపు నీటి పైప్‌లైన్, గుంతలతో అధ్వానంగా మారిన రోడ్ల కారణంగా స్థానికులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యపై పలుమార్లు సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేయడంతో అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో ముందుగా వర్షపు నీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి, అనంతరం రహదారిపై సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణంతో వర్షపు నీటి సమస్యతో పాటు రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగుతాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, సాబాధ విజయ్ కుమార్, రాచూరి రాజశేఖర్, రాజ్ కుమార్, బీట్కూరి సతీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, సాయితేజతో పాటు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



# పెబ్బేరులో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**వనపర్తి ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో మిలాద్, ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకుని మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం జామే మస్జీద్ లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అక్కిశ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రవక్త బోధనలు శాంతి సామరస్యానికి ప్రతీకని,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయని అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఎస్సై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, పండుగలను సేవా కార్యక్రమాల తో జరుపుకోవడం వల్ల సమాజానికి మంచి సందేశం వెళుతుందని,యువత స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.ఈ శిబిరంలో 50 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,మూడో వార్డు కౌన్సిలర్ హరిశంకర్ నాయుడు,మాజీ కో ఆప్షన్ ఎండి ముస్తాక్, మైనార్టీ అధ్యక్షులు అప్సర్, ఎండి కాజా. ఎండి మహబూబ్. మైనుద్దీన్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పిల్లర్ నంబర్ 141 సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన వెలుగుచూసింది. పోలీసుల వివరాల ప్రకారం పెట్రోలింగ్ కార్-1 సిబ్బంది విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉదయం 10 గంటల ప్రాంతంలో డయల్-100కు సమాచారం అందింది. పిల్లర్ నంబర్ 141 వద్ద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని వ్యక్తి అక్కడ పడి ఉండగా, పరిశీలించగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. స్థానికులను విచారించగా మృతుడు భిక్షాటన చేస్తూ జీవిస్తున్న వ్యక్తిగా కనిపించేవాడని, ఆకలితో మృతిచెంది ఉండవచ్చని వారు తెలిపారు. మృతుడి వద్ద నల్లరంగు ప్యాంట్, నల్లరంగు జాకెట్, పసుపు గీతలున్న తువాలు, తెల్లరంగు బ్యాగ్ ఉన్నాయి. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.

# సేవాదళ్ వ్యవస్థాపకుడు ఎస్ ఎస్ హార్దికర్ కి ఘనంగా నివాళులు



**మందమర్రి టౌన్ ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్:** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు డా. ఎస్.ఎస్ హార్దికర్ వర్ధంతి సందర్భంగా మందమర్రి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సోతుకు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం యువతలో దేశభక్తి క్రమశిక్షణ పెంపొందించడానికి 1923లో కాంగ్రెస్ సేవాదళ్ స్థాపించారని అన్నారు. గాంధేయ వాదిగా అహింసా మార్గంలో స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.పాషా,ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ సంఘీ సంతోష్,మాజీ పట్టణ అధ్యక్షులు మంకు రమేష్,యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్,మొగిలిచర్ల రాజేష్,ఇప్ప శ్రీనివాస్,నీలం చిరంజీవి,సూరం శ్రీనివాస్,వాల్మీకి శ్రీధర్,నరసయ్య,దుర్గం రవి,ఎర్రం తిరుపతి,అవునూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# కోదాడ హైవేపై మృత్యుఘోష..

# ఘోర బస్సు ప్రమాదం

## బస్సు--కంటైనర్ ఢీ.. ఆరుగురు మృతి.. 14 మందికి తీవ్ర గాయాలు

**కోదాడ ఆగస్టు 26 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: దొరకుంట సమీపంలోని హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున 4.50 గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డివైడర్‌పై నిలిచి ఉన్న కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**అసలేం జరిగింది?**

తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైన కంటైనర్ డివైడర్‌పై నిలిచి ఉండగా, దాన్ని గమనించని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కంటైనర్‌లో ఉన్న ఇనుప రాడ్లు బస్సులోకి దూసుకెళ్లడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో కొందరు అందులో చిక్కుకుపోయారు. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

**మృతులంతా ఏపీ వాసులే**

ప్రమాదంలో మృతి చెందిన ఆరుగురూ ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా పడమటి లంకపల్లికి చెందిన చెన్నకేశవులు నాగేంద్రబాబు, ఊట్కూరు మండలం తెల్లప్రోలు గ్రామానికి చెందిన యాసారపు చిన్ని, విజయవాడకు చెందిన బేలిపోగు మేరీ కృష్ణ,



కొండూరు భావన వర్ష, సురవరపు షకీనా, పిడికిటి లక్ష్మీ తేజగా గుర్తించారు. పిడికిటి లక్ష్మీ తేజ ఫొటోను కుటుంబ సభ్యులు ఇవ్వడానికి నిరాకరించారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ఆసుపత్రికి క్షతగాత్రులు**

ప్రమాదంలో గాయపడిన 14 మందిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన కొందరిని మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఇతర ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.




**ఆర్తనాదాలతో ఆసుపత్రి**

ప్రమాదంలో తమవారు ఉన్నారన్న సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసేందుకు వచ్చిన బంధువుల రోదనలు, ఆర్తనాదాలతో ఆసుపత్రి ప్రాంగణం విషాదంగా మారింది. మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక అంబులెన్సులను ఏర్పాటు చేసింది.

**పోలీసులు, అధికారుల తక్షణ స్పందన**

ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, అధికారులు, వైద్య సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జీతం డబ్బుల కోసం వెళ్లి అదృశ్యం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** జీతం డబ్బులు తెచ్చుకుంటానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి కనిపించకుండాపోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదర్‌గూడ ప్రాంతానికి చెందిన జి.జగన్(42) సెక్యూరిటీగార్డుగా పని చేస్తున్నాడు. గతంలో జగన్ భార్య మృతి చెందగా ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 23వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో తన తమ్ముడి వద్ద ద్విచక్ర వాహనం ఏపి28డిఎఫ్2563ను తీసుకోని తెలిసిన వ్యక్తి శ్రీనివాస్‌తో కలిసి జీతం డబ్బులు తెచ్చుకుంటానని వెళ్లాడు. రాత్రైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేశారు. అయినా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు శంషాబాద్ మండలంలో ఓటర్ల జాబితాపై గ్రామ సభలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నేడుఎన్నికలకు సంబంధించిన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎఇఆర్ఓ, తహసీల్దార్ కె. అమరలింగం గౌడ్ తెలిపారు. గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పార్టీ ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ప్రీ-డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో నో మ్యాపింగ్, డిస్క్రెపెన్సీస్ (పేర్లు, వివరాల్లో తప్పులు లేదా తేడాలు) ఉన్న ఓటర్లకు నోటీసులు అందజేయనున్నట్లు తెలిపారు. సంబంధిత ఓటర్లు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకొని బిఎల్ఓలకు సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే పేర్లు లేదా ఇతర వివరాల్లో మార్పులు, సవరణలు చేసుకోవాలనుకునే వారు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామ సభలకు అవసరమైన పత్రాలతో హాజరై, ఓటర్ల జాబితాలో తమ వివరాలను పరిశీలించుకొని, ఎలాంటి పొరపాట్లు ఉన్నా సరిదిద్దించుకొని తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలని తహసీల్దార్ కె. అమరలింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం, ధ్యేయం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధే ధ్యేయంగా ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాటేదాన్ గణేష్‌నగర్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గల్లీని అభివద్ధి చేయడమే తమ లక్ష్యమని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతరం కషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ల అధ్యక్షులు ధనుంజయ్, ప్రేమ్‌గౌడ్, సరికొండ వెంకటేష్, సానేం నర్సింగ్‌గౌడ్, ఉస్కెమూరి నిరంజన్ నేత, లక్ష్మయ్యగుప్త, గడ్డం సత్యనారాయణ నేత, బాస శ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, గట్టయ్య, యేసు, హరిరామ్, యాదయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## బంధారపు సైదులు ఆశయ సాధనకు ఉద్యమిద్దాం



సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

ప్రజా ఉద్యమాల్లో ముందుండే వ్యక్తి సైదులు

పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ

పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన మంచి కమ్యూనిస్టు సైదులు

పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

బందారపు సైదులు సంస్మరణ సభలో వక్తల పిలుపు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** బందారపు సైదులు కోరుకున్న సమ సమాజం కోసం, ఆయన ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు నాయకులు ఉద్యమించాలని పార్టీ జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తిరుమల పాలెం మండలం మేడిపల్లి గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సైదులు సంస్మరణ సభ పార్టీ మండల నాయకులు ఎస్కే పతే అహ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రసంగిస్తూ సైదులు తన పుట్టిన దగ్గరనుంచి చనిపోయేంతవరకు ఎత్తిన ఎర్రజెండా దించకుండా ఎర్రజెండా బాటలో పయనించాడని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణబద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నతనం నుంచి కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ డివైఎంఐ సంఘంలో పనిచేస్తూ పార్టీ విస్తరణ కోసం కృషిచేసిందని ఆయన కొనియాడారు. నేటి రాజకీయాల్లో త్వరగా మార్పులు వస్తున్నాయని ప్రపంచవ్యాప్తంగా యువత కమ్యూనిస్టు రాజకీయాల వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. జంజీ ఉద్యమాలు పెరిగి యువత మార్పులు కోరుకుంటున్నారని ఇది కమ్యూనిస్టులు మంచి పరిణామం అని ఆయన అన్నారు. అనంతరం సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బసీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అంగిరేకుల నరసయ్య, తుళ్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పద్మనాభుల సుధాకర్ రావు బింగి రమేష్ కొత్తపల్లి వెంకన్న మాచర్ల రాజశేఖర్ దాసరి మహేందర్ ఎర్ర పాపిరెడ్డి చిట్టెపరెడ్డి వెంకటరెడ్డి మర్ల సత్తిరెడ్డి ప్రవీణ్ రెడ్డి నందిగామ పుల్లారెడ్డి ఫోటో ఉపేందర్ రెడ్డి రావుల విజయపాల్ రెడ్డి తంగెళ్ల రమేష్ పోలిపొంగు ముత్తయ్య రావుల కృష్ణారెడ్డి బోర ఉపేందర్ రెడ్డి వీరారెడ్డి తిరుమల దిండు మంగపతి సునీల్ నవీన్ దొందేటి నిర్మల్ రావు లింగస్వామి చే రెడ్డి నరేష్ రెడ్డి చే రెడ్డి నరేష్ రెడ్డి రావు వెంకట్రామిరెడ్డి వెంకన్న నగేష్, శాఖ కార్యదర్శి మాచర్ల రాజశేఖర్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కోదాడలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్..

**కోదాడ ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు నిఘా ఏర్పాటు చేసి గంజాయి విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుల వద్ద నుంచి సుమారు 1.1 కిలోల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయాలు, సరఫరాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులపై కూడా సమాచారం సేకరిస్తున్నామని, ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లయితే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. యువత గంజాయికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. పట్టణంలో మత్తు పదార్థాల నియంత్రణకు తనిఖీలు, నిఘా మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం మండలం జింకలతాండలో 13 ఎకరాల్లో గురుకుల పాఠశాల

స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ శంకుస్థాపన చేసిన మంత్రి





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు. విద్యతో పాటు మానవతా విలువలు సంస్కృతి సంప్రదాయాలు కుటుంబ వ్యవస్థ నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు. తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ స్వామి నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హసన్‌నగర్‌లో యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** హసన్‌నగర్‌లోని ఇంద్రానగర్ ఈద్గా అక్బరీ వద్ద హసన్‌నగర్ యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమయ్యే వారికి ఉపయోగపడేలా యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ జహీర్, సాదిక్ బిన్ యూసుఫ్, ఏఐఎంఐఎం ప్రైమరీ యూనిట్ అధ్యక్షుడు మహ్మద్ నగర్ మహ్మద్ జహంగీర్, మహ్మద్ రబ్బానీ, మసీదు కమిటీ అధ్యక్షులు మహ్మద్ నజీర్, బాబా భాయ్ నూరానీ మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ అన్సారీ, ఎంఎస్ స్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ షౌకత్, బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ హబీబ్, అష్రఫ్, మహ్మద్ గౌస్, ఎండీ సుభాన్, అమీర్ జాఫర్, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ముజీబ్‌తో పాటు మహ్మద్ ముస్తఫా, మహ్మద్ కరీం, షేక్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన హసన్‌నగర్ యువతకు నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో యువత మరింత చురుగ్గా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## నార్సింగి సర్కిల్ పరిధిలో నేడు ప్రత్యేక వార్డు సభలు: డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా రేపు నార్సింగి సర్కిల్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో సంబంధిత బి.ఎల్.ఓ. లు వార్డు సభలు నిర్వహించి ఓటరు జాబితాతో అందుబాటులో ఉండనున్నారు. పై జాబితాలో పేర్కొన్న షెడ్యూల్ ఆధారంగా ఎ.ఇ.ఆర్.ఓ. ల ఆధ్వర్యంలో నిర్ణీత తేదీలలో ఓటర్ల జాబితాకు సంబంధించి క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసులు అందిన వారికి హియరింగ్ నిర్వహించబడుతుంది. కావున నిర్ణీత సమయానికి హాజరై అవసరమైన ఆధారాలు సమర్పించాలని కోరారు. ఇది అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లకు తగు సమాచారం నిమిత్తం తెలియజేస్తున్నట్లు నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు.

## జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ

ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం

వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు.

## నకిలీ జి పి ఎ తో 31 ఎకరాల భూమి కబ్జా యత్నం చేసిన కేటుగాళ్ళు ....!

భూ యజమానుల సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలను సృష్టించిన వైనం...

నకిలీ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ సృష్టించిన కేసులో నలుగురి అరెస్ట్

నకిలి పత్రాలు సృష్టించి భూములను కబ్జాచేస్తే జైలు పాలే--- సి ఐ వెంకటేశ్వర్లు









**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా,కందుకూరు మండలపరిధిలో నకిలీ పత్రాలు సృష్టించి భూ యజమానులను మోసం చేసిన కేసులో కందుకూరు పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. కందుకూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 151, 152, 153, 165 & 166లో మొత్తం సుమారు 31 ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి మోసం జరిగింది.

**ఎలా మోసం చేశారంటే...**

భూ యజమానులు అంగీకరించకపోయినా,వారి అనుమతి లేకుండా సంతకాలను ఫోర్జరీ చేసి Development Agreement-cum-Irrevocable General Power of Attorney పేరుతో 18 పేజీల నకిలీ పత్రాన్ని తయారు చేశారు. వారు భూమి అభివృద్ధికి అంగీకరించినట్టు చూపించి, ఆ భూములను అభివృద్ధి చేసి లేఅవుట్ చేయడం ద్వారా అక్రమ లాభం పొందేందుకు నిందితులు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**ఈ క్రమంలో నలుగురి అరెస్ట్**

కందుకూరు పోలీసుల దర్యాప్తులో భాగంగా ఎ 1.పోలిశెట్టి మల్లికార్జున, ఎ 2 మర్రిపల్లి శ్రీనివాస్, ఎ 3 వాదల రాజేంద్రనాథ్, ఎ 4 ఆదిక మంజునాథ్ రెడ్డిలను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నేరానికి సంబంధించిన 18 పేజీల ఒరిజినల్ నవజపశ్రీశీజుఎవత్ "ూస్త్రతీవవఎవత్-ఎబఎ-×తీతీవజశీషిaఎశ్రీవ ఉూూ పత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరికొందరు నిందితులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కేంద్రం కాలాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధి, వారికి అందుతున్న విద్యా సదుపాయాలు, ప్రత్యేక విద్యా విధానాలు, తల్లిదండ్రుల పాత్ర తదితర అంశాలపై ఈ శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, సహిత విద్యా సిబ్బంది, ఐఈఆర్పీలు పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారి విద్యాభ్యాసానికి అవసరమైన సహకారం అందించడం, పాఠశాలల్లో వారికి అందుతున్న ప్రత్యేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండలానికి చెందిన ఐఈఆర్పీ డి. వెంకటేశం విధుల్లో ప్రతిభ కనబరుస్తూ దివ్యాంగ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా విద్యాధికారి మల్లికార్జున్ చేతుల మీదుగా ఉత్తమ ఐఈఆర్పీగా సన్మానం అందుకున్నారు.

## ఆధ్యాత్మిక పిఠాపురానికి అభివృద్ధి వెలుగులు

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.30.66 కోట్లు కేటాయింపు

24 దేవాలయాల పునరుద్ధరణకు రూ.17.06 కోట్లు

టీటీడీ కళ్యాణ మండపానికి రూ.2 కోట్లు

48 భజన మందిరాలకు రూ.11.60 కోట్లు

లక్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు'

మంగళగిరి: ఆధ్యాత్మికత కొలువైన క్షేత్రంలో అభివృద్ధి ఉండాలి.. చరిత్ర ఉన్న చోట పరిరక్షణ ఉండాలి.. సంస్కృతి ఉన్న చోట అది మరింత శోభిల్లాలి" అనేది ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పం. పిఠాపురం నియోజకవర్గ చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ, ఆ వైభవాన్ని భవిష్యత్ తరాలకు మరింత ఘనంగా అందించాలనే ఆయన కార్యాచరణ ఇప్పుడు క్షేత్రస్థాయిలో రూపుదాల్చుతోంది. పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రత్యేక చొరవ తీసుకొని, నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి , భజన మందిరాల నిర్మాణం, కళ్యాణ మండపాల ఏర్పాటు కోసం ఏకంగా రూ. 30.66 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఆయన నిరంతర పర్యవేక్షణలో ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని 24 ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కోసం రూ.17.06 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. గొల్లప్రోలు సీతారామస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం తుది దశకు చేరింది. కొత్తపల్లిలోని జగన్నాథ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన పనులు పూర్తయ్యాయి. పిఠాపురం కొత్తపల్లి వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుల క్వార్టర్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో కాలక్షేప మండపం, రామకృష్ణాపూర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 కోట్లు, శ్రీ పాద శ్రీవల్లభ దేవస్థానానికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. పునరుద్ధరణ జరుగుతున్న ఆలయాల్లో శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా పిఠాపురంలోని పంచ మాధవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన 10వ శతాబ్దం నాటి శ్రీ కుంతీమాధవ స్వామి

# రూ.40 కోట్ల విల్లా కొనుగోలు చేసిన నయనతార..

దక్షిణాది చిత్ర పరిశ్రమలో 'లేడీ సూపర్ స్టార్'గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నయనతార మరోసారి వార్తల్లో నిలిచారు. రెండు దశాబ్దాలకు పైగా సినీ ప్రయాణంలో హీరోయిన్‌గా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకుంటూ, కథకు ప్రాధాన్యమున్న సినిమాలను ఎంచుకుంటూ వరుస విజయాలను అందుకుంటున్న ఆమె.. ఇప్పుడు చెన్నైలో అత్యంత విలాసవంతమైన ప్రాంతంలో భారీ విలువైన విల్లాను కొనుగోలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నైలోని ప్రముఖ ప్రాంతమైన పోయెస్ గార్డెన్‌లో నయనతార కొత్త లగ్జరీ విల్లాను సొంతం చేసుకున్నారని తమిళ సినీ వర్గాలు చెబుతున్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్, హీరో ధనుష్‌తో పాటు పలువురు ప్రముఖులు నివసించే ఈ హై-సెక్యూరిటీ ప్రాంతంలో కొనుగోలు చేసిన ఈ విల్లా విలువ సుమారు రూ.40 కోట్లు ఉంటుందని ప్రచారం జరుగుతోంది.





# రష్మిక.. బంపర్ ఆఫర్ కొట్టేసిందా?

ప్రస్తుతం పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తోంది. ఈ సినిమాల్లో హీరోయిన్లు ఎవరా అని చూస్తే రష్మిక లాంటి ఒకరిద్దరు సౌత్ హీరోయిన్లు, లేదంటే బాలీవుడ్ భామలే కనిపిస్తారు. ఈ క్రమంలోనే రీసెంట్‌గా పెళ్లి చేసుకుని రెండు మూడు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రష్మికని మరో బంపర్ ఆఫర్ వరించినట్లు తెలుస్తోంది. ఇంతకీ ఏంటి విషయం? 'పుష్ప' తర్వాత సుకుమార్.. రామ్ చరణ్‌తో సినిమా చేయబోతున్నాడు. చాన్నాళ్ల క్రితమే మూవీ లాక్ అయింది. రీసెంట్‌గా 'పెద్ది'తో వచ్చిన చరణ్ ఖాళీ అయిపోయాడు. మరోవైపు సుక్కు చరణ్‌తో తీయబోయే మూవీ పనిలో ఉన్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని, ప్రస్తుతం మిగతా పనులు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఇందులో భాగంగానే హీరోయిన్‌గా రష్మికని అనుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. సుకుమార్ ఇప్పటివరకు చాలానే సినిమాలు చేశాడు గానీ ఒకసారి పనిచేసిన హీరోయిన్‌తో మళ్లీ పనిచేయలేదు. 'పుష్ప' రెండు భాగాలు అయినప్పటికీ అది ఒక ప్రాజెక్ట్ కిందకే వస్తుంది. ఒకవేళ ఇప్పుడు చరణ్ సరసన రష్మికని తీసుకుంటే సుక్కు సెంటిమెంట్ బ్రేక్ అవుతుంది. అదే టైంల చరణ్-రష్మికది కూడా ఫ్రెష్ కాంబో కాబట్టి. ప్రేక్షకుల్లోనూ కాస్త ఆసక్తి పెరిగే అవకాశముంటుంది.సుకుమార్ సినిమా అంటే కచ్చితంగా ఏళ్లకు ఏళ్లు పడుతుంది. 'పుష్ప' రెండు భాగాలు తీయడానికి ఐదేళ్లు పట్టేసింది. మరి ఇప్పుడు రామ్ చరణ్‌తో కనీసంలో కనీసం రెండేళ్లయినా పట్టొచ్చు. అంటే ఎంతలేదన్నా మూవీ వచ్చేసరికి 2028 చివర అయిపోవచ్చు. మరి రష్మిక విషయంలో వస్తున్న రూమర్స్ నిజమా కాదా అనేది రాబోయే రోజుల్లో క్లారిటీ రావొచ్చు.



# 'కహానీ-3'లో యామిగౌతమ్

'ఆర్టికల్ 370' చిత్రానికిగాను ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ పురస్కారాన్ని అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది కథానాయిక యామిగౌతమ్. తాజాగా ఆమె పాపులర్ బాలీవుడ్ ఫ్రాంచైజీ 'కహానీ' మూడో భాగంలో నాయికగా ఖరారైంది. సుజయ్‌ఘోష్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలందుకుంది. 'కహానీ-3' కోసం దర్శకుడు సుజయ్‌ఘోష్ గత కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే తొలి రెండు భాగాల్లో నటించిన విద్యాబాలన్ మూడో భాగంపై అంతగా ఆసక్తి చూపించకపోవడంతో ఈ ప్రాజెక్ట్‌లో జాప్యం జరిగినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీలోకి యామిగౌతమ్ ఎంట్రీ ఇస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. తొలి రెండు భాగాల కంటే భిన్నమైన కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ తుదిదశకు చేరుకుందని మేకర్స్ తెలిపారు.



# సౌండ్ ఇంజనీర్‌గా నారా రోహిత్

హీరో నారా రోహిత్ 'సౌండ్ ఇంజనీర్'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. చినిమిల్లి మణికుమార్ దర్శకుడు. భరత్‌చౌదరి నిర్మాత. శనివారం నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. అందరి దృష్టినీ ఆకర్షించేలా 'సౌండ్ ఇంజనీర్' అనే టైటిల్ లోగోను మేకర్స్ డిజైన్ చేశారు. తెల్లటి కుర్తా, పైజామా ధరించి, టెర్రాస్ అంచున కళ్లు మూసుకుని ప్రశాంతంగా ధ్యానం చేస్తున్న నారా రోహిత్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు.వీశీజఅవం కథానాయకుడి ప్రపంచాన్ని పరిచయం చేసేలా ఓ కాన్సెప్ట్ వీడియోను కూడా మేకర్స్ విడుదల చేశారు. హీరో పాత్రకు వినికిడి లోపం ఉందని తెలివిగా సూచిస్తూ, ఈ పోస్టర్‌నీ, వీడియోనీ క్రియేట్ చేయడం జరిగిందని తెలుస్తున్నది. ప్రేమ, హాస్యం, భావోద్వేగాలు, సంగీతం సమ్మేళనంగా ఈ కథ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. నయన్ సారిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్ వీకే, రోహిణి, సంపత్, అజయ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: వెంకట్ సి.దిలీప్, సమర్పణ: శ్రీలత చెరుకూరి, నిర్మాణం: కరణ్ సి.ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పీ.

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ'



యువహీరో హవీష్ నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ'. కావ్య థాపర్ కథానాయిక. నక్కిన త్రినాథరావు దర్శకుడు. నిఖిల కోనేరు నిర్మాత. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానున్నది. ఈ సినిమా తొలి పాట లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరిగింది. 'కొంచెం కొంచెం' అంటూ సాగే ఈ రొమాంటిక్ మెలోడీని ప్రముఖ దర్శకుడు బాబీ, ప్రముఖ నిర్మాత కేఎల్ నారాయణ ఆవిష్కరించి, చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఈపాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, మిక్కీ జే మేయర్ స్వరపరిచారు. సమీరా భరద్వాజ్ ఆలపించారు. ఈవెంట్‌లో చిత్ర దర్శకుడు నక్కిన త్రినాథరావు మాట్లాడుతూ 'ఇది పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అన్ని విధాలుగా ఆడియన్స్‌ని ఆకట్టుకునే సినిమా ఇది. త్వరలోనే రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తాం' అని తెలిపారు. ఈ సినిమా కన్నుల పండువగా ఉంటుందని నిర్మాత కోనేరు సత్యనారాయణ నమ్మకంగా చెప్పారు. దర్శకుడు నక్కిన త్రినాథరావు వినోదాత్మకంగా సినిమాను మలిచారని, సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని, కెరీర్‌లోనే బెస్ట్ మూవీ అవుతుందని హీరో హవీష్ నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా మైత్రీ శశిధర్ కూడా మాట్లాడారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.